కేజీబీవీ ఘటనపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కు వినతిపత్ర ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి, అక్టోబర్30: ముత్తారంలోని కేజీబీవీ హాస్టల్‌లో విద్యార్థినుల అస్వస్థతపై పూర్తి స్థాయిలో పారదర్శకంగా సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో బుధవారం కలెక్టర్ కోయ శ్రీహర్షకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు జక్కుల ముత్తయ్య, అత్తే చంద్రమౌళి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సూదాడి రవీందర్ రావు, మాజీ సర్పంచ్ నూనె కుమార్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, నాయకులు మద్దెల దివాకర్, కే మహేందర్, ఎన్ రమేష్, ఎం గట్టయ్య, డీ రమేశ్, డీ శ్రీనివాస్, కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

మిస్సింగ్, అసహజ మరణాల కేసులను పరిష్కరించాలి

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 30: మిస్సింగ్, అసహజ మరణాల కేసులపై డీసీపీ, ఏసీపీ, సీఐల స్థాయిలో దృష్టిసారించి త్వరగా పరిష్కరించాలని రామగుండం సీపీ ఎం శ్రీనివాస్ సూచించారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, పోలీస్టేషన్ల ఎస్‌హెచ్‌ఓ అధికారులతో బుధవారం జూమ్ మీటింగ్ ద్వారా సీపీ మాట్లాడారు. కేసు విచారణ పూర్తి ఆధారాలతో పారదర్శకతతో నేరస్తులకు శిక్షపడేలా పని చేయాలని సూచించారు.అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, ఎస్సీ, ఎస్టీ, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, పొక్సో కేసుల పరిష్కారం, పెండింగ్ కేసులపై సమీక్ష చేశారు. త్రీ లేయర్ పద్ధతి ద్వారా నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయాలన్నారు. ఆయా పోలీస్టేషన్ పరిధిలో గంజాయి, పేకాట, పీడీఎస్ రైస్, గుడుంబా, వైట్ కాలర్ నేరాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. పెద్దపల్లి డీసీపీ చేతన, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏసీపీ సీసీఎస్ వెంకటస్వామి, ఏసీపీలు, ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్, రాంప్రసాద్, దామోదర్, సంపత్ ఉన్నారు.

ఏఎస్ఐ, ఏఆర్ఎస్ఐకి సన్మానం

పోలీసుశాఖలో సుదీర్ఘ కాలంగా పాటు విధుల నిర్వహించి పదవీరమణ పొందిన ఏఎస్ఐ పున్నం చాంద్, ఎఆర్ఎస్ఐ కె సమ్మయ్యను కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం సీపీ శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఇక్కడ ఆదనపు డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సీసీఎస్ ఏసీపీ వెంకటస్వామి, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సుందర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట్ల పోచలింగం, స్వామి ఉన్నారు.

వరి కోతలను వాయిదా వేసుకోవాలి

ధర్మారం,అక్టోబర్ 30: రాబోయే మూడు నాలుగు రోజుల్లో జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండలంలోని రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏవో బండ రాజు బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. వర్షాల కురిసే అవకాశం ఉన్నందున దృష్ట్యా రైతులు తమ వరి కోతలను వాయిదా వేసుకోవాలని సూచించారు.

ముత్తారం, అక్టోబర్ 30: రాబోయే మూడు, నాలుగు రోజుల్లో జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, రైతులు తమ వరి పొలం కోతలను వాయిదా వేసుకోవాలని ఏవో అనూష సూచించారు.

జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

మంథని, అక్టోబర్ 30: గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్‌ను ఆర్డీవో కార్యాలయ అధికారులు, సిబ్బందితో పాటు పలువురు బుధవారం సన్మానించారు. గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికైన తూము రవీందర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సురేశ్, సునంద, మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, సీనియర్ సహాయకులు నర్సింగం, వెంకటరాజం, సందాని, పాత్రికేయులు కొమురోజు మారుతి, మేడగోని వెంకటేశ్ పాల్గొన్నారు.

ఈఆర్సీని ఒప్పించింది కేటీఆరే

- ప్రజలపై చార్జీల భారం పడకుండా గళ మెత్తిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్
- విద్యుత్ చార్జీల పెంపు విరమింపుపై బీఆర్ఎస్ సంబురాలు

కేసీఆర్, కేటీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న కోరుకంటి చందర్, బీఆర్ఎస్ నాయకులు

గోదావరిఖని, అక్టోబర్ 30: విద్యుత్ చార్జీలను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తే, ప్రజాభిప్రాయసేకరణలో పాల్గొని పెంపు ఆలోచనను విరమించుకునేలా ఈఆర్సీని ఒప్పించింది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరేనని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కొనియాడారు. ప్రజలపై విద్యుత్ భారం పడకుండా ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ప్రజాభిసేకరణలో పాల్గొని తన గళాన్ని వినిపించిందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలపై రూ. 18,500కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని పెంచే ప్రయత్నాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రద్దు చేయించిన సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబురాలు జరిపారు. గోదావరిఖనిలోని చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పటాకులు కాల్చారు. కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చందర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రజలపై అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని కేటీఆర్ శాస్త్రీయంగా అడ్డుకున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపుతో సామాన్య ప్రజలతో పాటు పరిశ్రమపై భారం పడుతుందన్నారు. కేటీఆర్ స్వయంగా సిరిసిల్లలో జరిగిన విద్యుత్ చార్జీల పెంపు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని ప్రజల వాదనను ఈఆర్సీకి బలంగా వినిపించారని గుర్తు చేశారు. ఈసందర్భంగా ఈఆర్సీకి ధన్యవాదాలు తెలిపారు. ఇక్కడ రామగుండం డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, బాదె అంజలీదేవి, గాధం విజయం, పెంట రాజేశ్, నాయకులు గోపు ఐలయ్య యాదవ్, అచ్చె వేణు, బొడ్డుపల్లి శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, చల్లా రవీందర్‌రెడ్డి, జహీద్‌పాషా, పిల్లి రమేశ్, సట్టు శ్రీనివాస్, నూతి తిరుపతి, సింహచలం రత్నాకర్, చల్లగురుల మొగిళి, ఆర్కనపల్లి శ్రీనివాస్, రామరాజు, ఇరుగురాళ్ల శ్రావణ్, దాసరి ఆనంద్, ముద్దసాని సంధ్యారెడ్డి, వీరాలాల్, అయిలయ్య, స్వప్న, గఫార్, చింటూ, ఓదెలు, వెంకన్న, వెంకటేశ్, లక్ష్మీ, మునివర్, బచ్చాల మొగిళి ఉన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

సుల్తానాబాద్ రూరల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్ రూరల్, అక్టోబర్ 30 : రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తున్నదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో దేవునిపల్లి, కొదురుపాక, నారాయణపూర్, చిన్నబొంకూర్, మియ్యాపూర్, పెరకపల్లిలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విజయరమణా రావు బుధవారం ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, విండో చైర్మన్లు మోహన్‌రావు, శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు చిలుక సతీశ్, మహేందర్, అబ్బయ్యగౌడ్, రాములు, రమేశ్, మోహన్‌రెడ్డి, పోచాలు, సీఈవో రమేశ్, పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. కొదురుపాకలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్‌ను గౌడ కులస్తులు సత్కరించారు.

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్30: ఇప్పలపల్లి, మల్యాల, తారుపల్లి, మీర్జంపేట, కిష్టంపేట, మొట్లపల్లి, చిన్నరాత్‌పల్లి, పెద్దరాత్‌పల్లి గ్రామాల్లో సెర్ప్, సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, తహసీల్దార్ వకీల్, ఎంపీడీవో రామ్మోహనాచారి, వైస్ చైర్మన్ కామిడి సంధ్య వెంకట్‌రెడ్డి, సీఈవో కోలేటి శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ రాజమల్లు, డైరెక్టర్లు, గాజనవేన సదయ్య, ఏవో నాగార్జున పాల్గొన్నారు.

సురక్షిత రైల్వే ప్రయాణానికి ఆర్‌పీఎఫ్

జ్యోతినగర్(రామగుండం), అక్టోబర్ 30: రైలులో సురక్షిత ప్రయాణం చేసేలా రైల్వేశాఖ పోలీసు విభాగం పనిచేస్తున్నదని సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే డీఐజీ, చీఫ్ సెక్యూరిటీ కమిషనర్(సీఎస్‌సీ) ఎండీ షాదన్ జబ్బాన్ అన్నారు. దక్షణ మధ్య రైల్వేలోని రైల్వే రక్షక దళ పోలీస్టేషన్ల తనిఖీలో భాగంగా రామగుండం రైల్వే రక్షక దళ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని బుధవారం తనిఖీ చేశారు. రైల్వే ఆస్తులను కాపాడడం, రైల్వే ప్రయాణంలో ప్రయాణికులకు భద్రత కల్పిస్తూ గమ్యస్థానాలకు చేరేలా రైల్వే పోలీసు నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు డీఐజీ ఆర్‌పీఎఫ్ సీఐ కార్యాలయం సందర్శనతో క్రైమ్ రికార్డుల పరిశీలన, ఆర్‌పీఎఫ్ బ్యారెక్స్, సెక్షన్ ఇంజినీరింగ్ కార్యాలయాన్ని సందర్శించారు. డీఐజీ ముందుగా సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ ఆవరణంలో మొక్క నాటారు. ఇక్కడ సౌత్ సెంట్రల్ రైల్వే ఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ సుభాష్, రామగుండం ఆర్‌పీఎఫ్ సీఐ బుర్ర సురేశ్‌గౌడ్, రామగుండం, బెల్లంపల్లి ఎస్ఐలు క్రాంతికుమార్, నరేందర్, సిబ్బంది ఉన్నారు.

అదనపు కలెక్టర్లను కలిసిన టీజీవోలు

పెద్దపల్లి, అక్టోబర్30: ఇటీవల నూతనంగా ఎన్నికైన టీజీవో జిల్లా కార్యవర్గ సభ్యులు కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు అరుణ శ్రీ, డీ వేణును బుధవారం మర్యాపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి, దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. టీజీవో సంఘం అధ్యక్షుడు తూము రవీందర్, సెక్రెటరీ బ్రహ్మనంద రెడ్డి,అసోసియేట్ ప్రెసిడెంట్ కే అలివేణి, కుమార్, షాజీద్ అలీ, అంజని, శ్రీనివాస్, మధు, శంకర్ యాదవ్, గంగా ప్రణవ్, సతీష్ పాల్గొన్నారు.

బీమా చెక్కు పంపిణీ

ముత్తారం, అక్టోబర్ 30: ముత్తారం ఎస్‌బీఐ మేనేజర్ రమేశ్ దర్యాపూర్‌కు చెందిన కన్నూరి రాజేందర్ కుటుంబానికి ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన చెక్కు అందజేశారు. రాజేందర్ ఎస్‌బీఐలో రూ. 436 చెల్లించి ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా పాలసీ తీసుకున్నాడు. కొన్ని నెలల క్రితం మృతి చెందగా, అతని భార్య రజితకు రూ. 2లక్షల బీమా చెక్కును బుధవారం అందజేశారు. ఫీల్డ్ ఆఫీసర్ సుమంత్ రాజ్, మృతుడి కుటుంబ సభ్యులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 30: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఖని టూటౌన్ సీఐ ఎన్ ప్రసాద్ రావు సూచించారు. రామగిరి మండలం చందనాపూర్‌లో మంగళవారం రాత్రి పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు రాత్రి గ్రామంలోనే బస చేశారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కృష్ణారెడ్డి, కనకయ్య, రాజయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

గుంజపడుగును మండలం చేయాలి

మంథని రూరల్, అక్టోబర్30: గుంజపడుగు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గుంజపడుగును ప్రత్యేక మండలం చేయాల ని గత ప్రభుత్వ హయాంలో రాస్తారోకోలు, నిరసనలు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నాయకులు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా పంచాయతీలకు నిధులు జాడే లేన్నారు. మంత్రి చొరవ తీసుకొని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.

జిల్లా అధ్యక్షుడిగా శంకర్

కోల్‌సిటీ, అక్టోబర్ 30: తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడిగా గోదావరిఖనికి చెందిన ఆడెపు శంకర్ నియమితులయ్యారు. ఈ మేరకు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ ఒక ప్రకటనలో ఉత్తరుర్వులు జారీ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అందె సదానందంను నియమించారు. బుధవారం ఆడెపు శంకర్‌ను పద్మశాలీ సేవా సంఘం నాయకులు సన్మానించి అభినందనలు తెలిపారు. సంఘం అధ్యక్షుడు చిప్ప రాజేశం, కార్పొరేటర్ బాల రాజ్‌కుమార్, పిట్ట లక్ష్మీనర్సయ్య, ఆడిచెర్ల నంబ య్య, మోర శ్రీనివాస్, నూతి తిరుపతి, మాటేటి శంకర్, ఆడెపు రవి, కొండ సంపత్,భాస్కర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్టబాల్ పోటీలకుఎంపిక

పాలకుర్తి, అక్టోబర్30: బసంత్‌నగర్ ఐఎంఎస్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మహేంద్రన్, పీఈటీ కృష్ణమూర్తిగౌడ్ తెలిపారు. పాఠశాలకు చెందిన పెసరి లక్ష్మన్, మేడగొని అంజన్‌సాయి గౌడ్, మేకల నాని అంబేద్కర్, ఎం.సాత్విక్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. విద్యార్థులను కేశోరాం సిమెంట్ కర్మాగారం యాజమాన్యం, తల్లిదండ్రులు అభినందించారు.

పన్నులు చెల్లించకుంటే ఆస్తుల జప్తు

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా రూ.20.24లక్షల వసూళ్లు

కోల్‌సిటీ, అక్టోబర్ 30: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో పన్నులు చెల్లించనివారి ఆస్తులను జప్తు చేసేందుకు అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేసింది. ఈమేరకు బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం కార్పొరేషన్‌కు దీర్ఘకాలంగా పెద్ద మొత్తంలో బకాయిపడిన వారి వివరాలను ప్రకటించారు. రెవెన్యూ రికవరీ యాక్టు ద్వారా సింధూర ఇంజినీరింగ్ కళాశాల నుంచి రూ.20.24 లక్షల పన్నులను బుధవారం వసూలు చేసినట్లు తెలిపారు. అలాగే రామగుండం కార్పొరేషన్‌లో మరో 9 మందికి కూడా నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఓ సినిమా థియేటర్ యజమాని హైకోర్టును ఆశ్రయించి స్టే పొందేందుకు ప్రయత్నం చేయగా, రామగుండం తహసీల్దార్ హైకోర్టులో కౌంటర్ దాఖలు పర్చి వారికి స్టే రాకుండా కూడా అడ్డుకున్నారు. వీలైనంత త్వరగా బకాయిలు చెల్లించాలని, లేని పక్షంలో రెవెన్యూ రికవరీ యాక్టు చట్టం ద్వారా తహసీల్దార్‌ల ను రంగంలోకి దించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

ఆస్తి పన్ను వసూళ్లపై బల్దియా కొరడా

ఆస్తి పన్ను బకాయిలపై రామగుండం నగర పాలక సంస్థ కొరడా ఝుళిపిస్తున్నది. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ఆదేశాల మేరకు కొంత కాలంగా నగర పాలక సంస్థకు బకాయి పడిన వారికి నోటీసులు జారీ చేస్తున్నారు. చెల్లించని వారి ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలకు ఉపక్రమించారు. రామగుండం తహసీల్దార్ కుమారస్వామి ఎన్టీపీసీలోని సింధూర ఇంజనీరింగ్ కళాశాలకు రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం నోటీసులు పంపించారు. స్పందించిన యాజమాన్యం అధికారులకు రూ.29,94, 777ల విలువైన చెక్కు అందజేసింది. అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, సూపరింటెండెంట్ ఆంజనేయులు, ఆర్ఐలు శంకర్ రావు, కరుణాకర్ రావు యాజమాన్యం ప్రతినిధి నుంచి చెక్కు తీసుకున్నారు.

నత్తనడకన శునకాల కు.ని శస్త్ర చికిత్సలు

కోల్‌సిటీ, అక్టోబర్ 30: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో వీధి కుక్కల బెడదను నియంత్రించేందుకు చేపట్టిన స్పెషల్ ఆపరేషన్ నత్తనడకన సాగుతున్నది. ఈ ఆపరేషన్ చేపట్టి వారం గడిచినా బుధవారం నాటికి కేవలం 81 కుక్కలకు మాత్రమే కు.ని శస్త్ర చికిత్సలు చేయగలిగారు. కార్పొరేషన్‌లో వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ఆదేశాలతో మల్కాపూర్ శివారులోని పాత స్లాట్ హౌస్‌లో యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోని యానిమల్ వెల్ఫేర్ సొసైటీతో ఒప్పందం కుదిరింది. ఒక్కో కుక్కకు రూ.1650 చెల్లించేందుకు నిర్ణయించారు. ఆ సంస్థ ప్రత్యేక బృందాన్ని నియమించి శునకాలను పట్టుకొని వాటికి కు.ని ఆపరేషన్లు చేస్తున్నారు. వారం గడుస్తున్నా బుధవారం నాటికి కేవలం 81 కుక్కలకు మాత్రమే శస్త్ర చికిత్సలు చేశారు. వారం గడుస్తున్నా కు.ని శస్త్ర చికిత్సలు నత్తనడకన సాగుతున్నట్లు కనిపిస్తున్నది. నగరంలో ఎక్కడ చూసినా వీధి కుక్కలు మాత్రం ఇంకా స్వైర విహారం చేస్తున్నాయి. బుధవారం రామగుండంలో ఓ మూడేళ్ల బాలుడిపై కుక్కలు దాడి చేయడమే ఇందుకు నిదర్శనం. ఈ ఆపరేషన్ల ప్రక్రియ గట్టెక్కుతుందో లేదో చూడాలి మరి.

రామగుండంలో బాలుడిపై కుక్కల దాడి

జ్యోతినగర్(రామగుండం), అక్టోబర్ 30: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ విపరీతంగా పెరిగిపోతున్నది. బుధవారం రామగుండంలో సయ్యద్ హమీద్ చిన్నకుమారుడు సయ్యద్ ఆయమాన్ అనే మూడేళ్ల బాలుడు మసీద్‌కార్నర్ వద్ద కుక్కలు ఒక్కసారిగా మీదపడి దాడి చేయడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్సపొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ దవాఖానకు వెళ్లి గాయపడిన బాలుడిని పరామర్శించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, మైనార్టీ శాఖ అధ్యక్షుడు ఎండి అతారుద్దీన్ ఉన్నారు.

అప్పన్నపేటలో న్యాయవిజ్ఞాన సదస్సు

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 30: జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అప్పన్నపేటలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాసంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే స్వప్నారాణి మాట్లాడారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ప్రజలకు అందించే సేవలపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా లీగల్ ఎయిడ్ సెల్ సభ్యులు నుచ్చ శ్రీనివాస్ యాదవ్, కోరండ్ల సంకీర్తన, పంగ శంకర్, న్యాయవాదులు ఠాకూర్ హన్మాన్‌సింగ్, శరత్, నరేష్, ఝాన్సీరాణి పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

లైంగికదాడి కేసులో నిందితుడికి పదేళ్ల జైలు

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 30 : యువతిపై లైంగికంగా వేధించిన కేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 50 వేల జరిమానా విధిస్తూ కరీంనగర్ జిల్లా మూడో అదనపు జడ్జి ఆడెపు నీరజ బుధవారం తీర్పునిచ్చినట్లు పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ తెలిపారు. 2017లో పెద్దపల్లి మండలం గొల్లపల్లికి చెందిన చెక్కల హరీశ్‌కుమార్ అలియాస్ చింటు స్థానికంగా ఉండే ఓ యువతిని నమ్మించి లైంగికదాడి చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు ఎస్సీ,ఎస్టీ,అట్రాసిటీతో పాటు లైంగికదాడి కేసు నమోదు చేశారు. కేసు విచారణ చేసిన జడ్జి నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ఏసీపీ వివరించారు. సాక్షులను కోర్టులో హాజరుపర్చి నేరస్తుడికి శిక్ష పడేలా చేసిన కానిస్టేబుళ్లు వీ శ్రీనివాస్, సీ సంజయ్, పీ రమేశ్‌లను ఏసీపీ అభినందించారు.

రాష్ట్ర స్థాయికి ఎంపిక

సుల్తానాబాద్ రూరల్,అక్టోబర్ 30: గట్టెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యారు. సమగ్ర శిక్షా కళా ఉత్సవాలు –2024లో భాగంగా జిల్లా స్థాయి పోటీల్లో గట్టెల్లి విద్యార్థులు ప్లాస్టిక్‌తో ప్రమాదం అనే నాటికను ప్రదర్శించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పీఎం షేక్ బుధవారం విద్యార్థులను అభినందించారు. హెచ్ఎం అన్నపూర్ణ, గైడ్ ఉపాధ్యాయుడు రాజమల్లు, కళా ఉత్సవాల ఇన్‌చార్జి జీ జగదీశ్వర్ అభినందించారు.

కార్మికుల హక్కుల సాధనకే యూనియన్

- కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్

రామగిరి, అక్టోబర్ 30: సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల హక్కుల సాధనకు ఐఎన్టీయూసీ యూనియన్ కృషి చేస్తున్నదని కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అన్నారు. ఈమేరకు సెంటినరీకాలనీలోని యూనియన్ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధన కోసం ప్రత్యేకంగా సింగరేణి కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్‌ను ప్రారంభించామని తెలిపారు. అనంతరం యూనియన్ లోగోను విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహారెడ్డి, ధర్మపురి, వడ్డెపల్లి దాస్, వికాస్ కుమార్, కోట రవీందర్, ఉడుత శంకర్, కిరణ్‌రెడ్డి, ఆరెపల్లి శ్రీనివాస్, విజయ్ మోహన్, రామారావు, గడ్డం తిరుపతి, కిషన్ రావు, కొమురయ్య పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

ఓదెల, అక్టోబర్ 30: ఇంటింటి సర్వేను ఎన్యుమరేటర్లు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సంధ్యారాణి కోరారు. ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర సర్వేపై ఎన్యుమరేటర్లకు బుధవారం శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతి, తహసీల్దార్ యాకన్న, ఎంపీఓ షబ్బీర్ పాషా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు, సర్వే సూపర్‌వైజర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పెద్దపల్లి, అక్టోబర్30: సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు మున్సిపల్ కార్యాలయంలో బుధవారం శిక్షణ ఇచ్చారు. కమిషనర్ ఆకుల వెంకటేశ్ సర్వే చేయాల్సిన తీరుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మేనేజర్ కట్ట శివ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

ధర్మారం,అక్టోబర్ 30: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సూపర్ వైజర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, బీఎల్వోలకు కుటుంబ సర్వేపై బుధవాం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బుచ్చయ్య, ఎంపీడీవో ఐనాల ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ ఎండీ ఆరిఫొద్దీన్, ఎంపీఓ రమేశ్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు జిపి కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 30: సమగ్ర ఇంటింటి సర్వేను సకాలంలో పూర్తి చేయాలని జడ్పీ సీఈవో నరేందర్ అన్నారు. పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ